విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 11 నవంబరు 2025 8 పేజీలు

మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలివ్వండి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: రాజమండ్రి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఆవ రోడ్లోని మేకల కబేళా వద్ద ఉన్న స్థలాన్ని కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ▶మిగతా 2లో..

పెదవాగుకు మరమ్మతులు చేపట్టాలి

- పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలి
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: పెదవాగు ప్రాజెక్టు మరమ్మతు పనులు చేపట్టి గిరిజన రైతులను ఆదుకోవాలని, దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యం,రాష్ట్ర విభజన అనంతరం పెదవాగు ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేసారని విమర్శించారు. ప్రాజెక్టు విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని,కనీసం మరమ్మతులకు నిధులు కేటాయించలేదని మండిపడ్డారు.

ప్రాజెక్టు మరమ్మతులు పెద్ద సమస్యగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం 2,360 ఎకరాలకు నీరు అందేలా మరమ్మతులు చేపట్టడంతో ఆంధ్ర ప్రాంతంలో ఉన్న 13,640 ఎకరాల రాష్ట్ర విభజన శాపం ఈ ప్రాజెక్టుపై పడటంతో రెండు రాష్ట్రాల పర్యవేక్షణ లేకపోవడంతో చివరకు 2024 జూలై18 వరద ధాటికి భారీ గండిపడి తీవ్ర నష్టం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో వేల ఎకరాల భూమి, వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయి నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన పెదవాగు ప్రాజెక్టు విభజన అనంతరం 13,640 ఎకరాల ఆయకట్టు ప్రాంతం ఆంధ్రాలో,ప్రాజెక్టు ప్రాంతం తెలంగాణతో పాటు 2,360 ఎకరాలు ఉండడంతో భూమి వర్షాధారమై పంటలకు నోచుకోలేదని తెలిపారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. తక్షణం రెండు ప్రభుత్వాలు సమన్వయంతో సంయుక్త కార్యాచరణ చేపట్టి ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తాము సాగు చేసుకుంటున్న పోడు భూములకు 2004 నుండి ▶మిగతా 2లో..

పంట నష్టాలను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర -ఉంగుటూరు: ఏలూరు జిల్లాలో మోంథా తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం సోమవారం ఉంగుటూరు మండలం నారాయణ పురం చేరుకుని ముందుగా గొట్టుముక్కల సత్యనారాయణరాజు పొలంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించింది. పంట నష్టాలను గురించి అక్కడకు చేరుకున్న రైతులను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా యంత్రాంగం తుఫాన్ నష్టాలు, అనంతరం చేపట్టిన పునరుద్ధరణ పనులు, తుఫాను బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బృందం సభ్యులు పరిశీలించారు. తేమశాతం కొలిచే యంత్రం ద్వారా దెబ్బతిన్న వరిపంట తేమ శాతం కొలువగా 23. 6 శాతంగా తేలింది. దెబ్బతిన్న వరిదుబ్బులను, పాడైన మినుము పంటలు, అరటి,

ఉద్యాన పంటలను బృందం సభ్యులు పరిశీలించి వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మోంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు, గృహాలు, విద్యుత్, రోడ్లు, ఇతర నష్టాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వివరించారు.కేంద్ర బృందంతో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు,ప్రభృతులు ఉన్నారు.అనంతరం కేంద్ర ▶మిగతా 2లో..

పీజీఆర్ఎస్‌కు 449 అర్జీలు

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ

సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పి. త్రినాథ్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, డీపీవో వి. రవికుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ ▶మిగతా 2లో..

రైతులను ఆదుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను, కౌలు రైతులను, చేనేత కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం భీమవరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ తుఫాను

ప్రభావంతో నష్టపోయిన ఆహార పంటలకు పాతిక వేలు, వాణిజ్య పంటలకు ఏభై వేలు, ఉద్యానవన పంటలకు డెభై ఐదు వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ▶మిగతా 2లో..

ఇంటి పన్నుల చెల్లింపు సులభతరం

కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం రూపొందించిన "స్వర్ణ పంచాయతీ" ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించే సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో "ఇంటి పన్ను చెల్లింపుల అవగాహన పోస్టర్" ఆవిష్కరించారు. ఈ కొత్త విధానం ద్వారా కేవలం ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఇంటి పన్నులు సులభంగా చెల్లించవచ్చని, చెల్లించిన వెంటనే రశీదు ఫోన్‌లోనే అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఇకపై గ్రామ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రజలు సొంతంగా ఇంటి నుంచే పన్నులు చెల్లించే సౌకర్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లోనే రూ.73 లక్షల మేర పన్నులు ఈ ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించబడ్డాయని

కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విధానం ద్వారా పన్నుల చెల్లింపులో పారదర్శకత, ఖచ్చితత్వం, భద్రత పెరిగాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి వి. శాంతమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపుల విధానం వివరించారు.

అందెశ్రీ మృతికి సంతాపం

విశాలాంధ్ర – తణుకు: ప్రముఖ కవి, సినీగేయ రచయిత అందెశ్రీ మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి తీవ్ర సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కోల్పోతున్న మానవత్వ విలువలు తత్వీలేపుతూ విలువలతో కూడిన సాహిత్యాన్ని ప్రజలకందించిన గొప్ప కవి అందెశ్రీ అన్నారు. అందెశ్రీ మృతి తెలుగు సాహితీ లోకానికి,సమాజానికి తీరనిలోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు.

దళితులు ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర–లింగపాలెం: దళితులంతా ఐక్యతగా ఉండి ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని దళిత సంఘ నాయకులు అన్నారు. ధర్మాజీ గూడెంలో

జరిగిన దళిత ఐక్యవేదికలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన దళిత నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ దళితుల ఐక్యతకు అందరు కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఐక్యవేదికలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసు బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గుబ్బలమ్మ గుబ్బలయ్య స్వామి వార్ల కళ్యాణం

విశాలాంధ్ర– ముసునూరు : భక్త జన సందోహం నడుమ కన్నుల పండుగగా గుబ్బలమ్మ గుబ్బలయ్య స్వామి వార్ల కార్తీక బహుళ పంచమి కళ్యాణం జరిగింది. మండలంలోని సింహాద్రిపురం శివారు కొర్లకుంట గ్రామ సమీపంలో గల దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో వేదాంతం

నరసింహ చార్యులు వేదమంత్రాలు చదవగా మేళ తాళాలు భాజా భజంత్రీలు వాయిద్యాల నడుమ దేవస్థాన పూజారి దంపతులు, ముసు నూరు గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాసరావు దంపతులు,స్థానిక గ్రామాలకు చెందిన మరికొందరు దంపతులు పీటలపై కూర్చొని గుబ్బలమ్మ గుబ్బలయ్య స్వామి వార్ల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ముసునూరు,చింతలవల్లి,గోగులంపాడు, సింహాద్రిపురం, కొర్లకుంట తదితర గ్రామాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆలయ కమిటీ సభ్యులు మూల్పూరి నాగమల్లేశ్వరరావు, నక్కన బోయిన సత్యనారాయణ, గూడపాడు రామారావు, అక్కినేని రామారావు తదితరులు ఏర్పాట్లనుపర్యవేక్షించారు. కళ్యాణానంతరం గుబ్బలమ్మ, గుబ్బలయ్య స్వామి వార్లను మేళతాళాలతో ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతి పథకం పేద బ్రాహ్మణులకు అందేలా కృషి చేస్తా

విశాలాంధ్ర –భీమవరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్గా చెరుకుపల్లి సంతోష్ (భీమవరం టీడీపీ నాయకులు) బాధ్యతలు స్వీకరించారు. ప్రతి పథకం పేద బ్రాహ్మణులకు అందేలా కృషి చేస్తానని, బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి

బ్రాంచి భీమవరంలో ఏర్పాటు చేసి బ్యాంకులో అందరికీ లోన్స్ వచ్చే విధంగా చేస్తానని అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ న్యాయం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టీడీపీ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

పిజిఆర్ఎస్‌కు 306 అర్జీలు

విశాలాంధ్ర–ఏలూరు: పిజిఆర్ఎస్‌లో అందిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు నిర్వహించారు. డిఆర్ఓ తో పాటు డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సి కార్పొరేషన్ ఇడి యం. ముక్కంటి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, సర్వే శాఖ ఏ డి అన్సారీ లు స్వీకరించారు

ఆదుకోవాలి

(1వపేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. ఒక్క భీమవరం,ఉండి నియోజకవర్గాల్లోనే 47,576కు పైగా ఎకరాల్లో వరి పంట నష్టపోయిందని, తాడేపల్లిగూడెం, తణుకు, ఆచంట, పాలకొల్లు, నర్సాపురం తదితర ప్రాంతాల్లో గణనీయంగా పంటలు నష్టపోయాయని ఆయన గుర్తు చేశారు. రైతులతో పాటు కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లాలో తుఫాన్ ప్రభావంతో ఉపాధి కోల్పోయిన చేనత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిత్యావసర సరుకులు జిల్లాలో పూర్తిస్థాయిలో చేనేత కార్మికులకు అందలేదని నిత్యావసరాలు అందని చేనేత కుటుంబాలకు తక్షణమే నిత్యావసర సరుకులు అందజేయాలని కలెక్టర్ ను కోరారు. ఆచంట, తణుకు, పెనుగొండ, అత్తిలి తదితర ప్రాంతాల్లో చేనేతసాయం అందలేదని ఎన్యూమరేషన్ జరిపి నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.ఆనంద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం.సీతారాంప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు

(1వపేజీ తరువాయి)

అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణల తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, వివిధ సంక్షేమ పథకాల లబ్ది వంటి అంశాలకు చెందిన మొత్తం 449 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి నాణ్యతతో అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. తప్పనిసరిగా అర్జీలను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీదార్లు వారి అర్జీల స్థితి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం

(1వపేజీ తరువాయి)

బృందం తూర్పు గోదావరి జిల్లా బయలుదేరి వెళ్ళింది.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాల అధికారి షాజా నాయక్, తహసీల్దార్ పూర్ణారావు, ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, సర్పంచ్ టి.అలకానంద, ఎంపిటిసి మహాలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు. కేంద్ర పరిశీలన బృందంలో కేంద్ర వ్యవసాయ శాఖ,రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె. పొనుసామి,సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాల్రి, కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనాలు సభ్యులుగా ఉన్నారు. ముందుగా కేంద్ర బృందం సభ్యులకు కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

స్థలాలివ్వండి

(1వపేజీ తరువాయి)

అందజేశారు.

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎవరైతే విధి నిర్వహణలో చనిపోయారో వారి కుటుంబసభ్యులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

(1వపేజీ తరువాయి)

2009 వరకు ప్రభుత్వానికి భూమి శిస్తు కూడా చెల్లించారని, అయినా ప్రభుత్వాలు సమస్య పరిష్కరించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నాయని విమర్శించారు.

తక్షణం పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, నాయకులు ముక్కంటి రవి, చిన్నయ్య,మడకం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల శిక్షణను తక్షణమే ప్రారంభించాలి

విశాలాంధ్ర – చింతలపూడి : రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన కానిస్టేబుళ్ల శిక్షణను తక్షణమే ప్రారంభించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏలూరు జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు చింతలపూడి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర

పోలీస్ శాఖలో 2022 నవంబరులో విడుదలైన కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్ ప్రకారం, ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్ మరియు మెడికల్ పరీక్షల వంటి అన్ని దశలు పూర్తయ్యాయని, సుమారు 6,100 మంది యువత ఈ నియామక ప్రక్రియలో విజయవంతమై, పోలీస్ శాఖలో శిక్షణ ప్రారంభం కావాలనే ఆశతో నెలలుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నియామక ప్రక్రియ ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణ తరగతులు ప్రారంభం కాలేదని దీనివల్ల వేలాది మంది యువకుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని తెలిపారు. యువకులు వారి కుటుంబాలు మానసిక, ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ నియామక ప్రక్రియలకు స్పష్టమైన సమయపట్టిక రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నక్క వంశీ పాల్గొన్నారు.

పట్టాయిగూడెంలో కోడిపందాల శిబిరంపై దాడి

విశాలాంధ్ర–చింతలపూడి: చింతలపూడి మండలం పట్టాయి గూడెం గ్రామంలో చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ కుమార్‌కు అందిన

సమాచారం మేరకు చింతలపూడి మండలం పట్టాయిగూడెం గ్రామంలో కోడిపందాల శిబిరంపై దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. చింతలపూడి ఎస్సై సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం పట్టాయిగూడెం గ్రామంలో కోడి పందేలు శిబిరంపై మెరుపు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 10,400, నాలుగు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

డాక్టర్ బోస్‌కు 'ఎవరెస్ట్ మెజిషియన్' అవార్డు

విశాలాంధ్ర–భీమవరం: పట్టణానికి చెందిన ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత మేజిక్ స్టార్ డాక్టర్ బోస్ 'ఎవరెస్ట్ మెజిషియన్' బిరుదు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మెజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడప జిల్లా రాజంపేటలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇంద్రజాల

మహోత్సవంలో ఆయనను అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఇంద్రజాల రంగంలో రచయితగా, డీలర్గా, మేజిక్ సంస్థల స్థాపకుడిగా గత 55 సంవత్సరాలుగా మేజిక్ రంగానికి డాక్టర్ బోస్ చేస్తున్న విశిష్ట సేవలకు గాను గుర్తింపుగా ఆయనకు ఆ అవార్డును ప్రదానం చేస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు జె.వి.రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్. యల్. ప్రసాద్, కార్యవర్గ సభ్యులు వేదికపై ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బోస్ తన పేరు మీద నెలకొల్పిన 'బోస్ మేజిక్ స్టార్' అవార్డులను, నగదు పురస్కారాలను పలువురు ప్రముఖ మెజిషియన్లకు అందజేశారు. అవార్డు అందుకుంటున్న డాక్టర్ బోస్‌ను పట్టణ ప్రముఖులు, అధికారులు, అనధికారులు అభినందించారు.

మీకోసం అర్జీలు పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్

పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ పాటు డిఆర్ఓ బి.శివన్నారా యణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరావు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - భీమడోలు : గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగం పై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే, నేడు కూటమి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుం

దని ఉంగుటూరు నియోజకవర్గ శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. మండలంలోని గుండుగొలను గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక నేతలు,రైతులు, అధికారులతో కలిసి ఉంగుటూరు నియోజక వర్గం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ ఛైర్మెన్ గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ రైతులు తమ కష్టార్జిత ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద సమర్థవంతమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామా జనసేన,టీడీపీ, బీజేపీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైతులు, కార్యకర్తలు,గ్రామస్థులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ మృతికి ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర-కామవరపుకోట: జానపద, అభ్యుదయ, ఎన్నో ప్రజా కవితలను రచించిన ప్రముఖ అభ్యుదయ కవి అందెశ్రీ మృతికి ఏపీ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా శాఖ సోమవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపింది. అందెశ్రీ కలంతో జాలువారిన ఎన్నో గేయాలను, కవితలను ప్రజా సమూహంలోకి తీసుకెళ్ళిందని ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సీనియర్ నాయకులు, బుర్రకథ కళాకారులు సబ్బి కనకారావు, టీవీఎస్ రాజు పేర్కొంటూ సంతాపం తెలిపారు. పూజలు యజ్ఞాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ వారికి మూఢనమ్మకాలను బోధిస్తూ వారిని ఆర్థికంగా దోచుకుంటున్న దళారులకు అందెశ్రీ కవితల ద్వారా భౌతికవాద దృక్పథంతో ప్రజా చైతన్యం కోసమే కథలు, కవితలు రాసిన ఆయన మృతికి జానపద కళాకారుల సంఘం ఏపీ శాఖ అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు,ప్రముఖ బుర్రకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ,చిలుకూరి సుబ్బయ్య చారి,సీనియర్ కవి రచయిత తిప్పా బోట్ల రామకృష్ణ,పౌరాణిక రంగస్థల కళాకారులు తోట సత్యనారాయణ,తోట లక్ష్మీనారాయణ, ప్రజానాట్య మండలి కళాకారుడు కంకిపాటి ఏసు పాదం,తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

టైలర్‌కు ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో కన్నాపురం గ్రామానికి చెందిన మిషన్ టైలర్ రాజేష్ తలకు సంబంధించిన వ్యాధి రావడంతో అనారోగ్యానికి గురైన రాజేష్ కు కొయ్యలగూడెం మండలం శ్రీ విలియం హెూం గణపతి రామా టైలర్స్ సేవా సంఘం తరఫున ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజేష్ వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసినట్టు సంఘ అధ్యక్షులు తాడిగడప ఆంజనేయరాజు పేర్కొ న్నారు. ఆపదలో ఉన్న తమ టైలర్స్ కుటుంబాలను ఆదుకోవడానికి టైలర్ సంఘం ముందు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనీ టైలర్, స్వాగత్ టైలర్, గంగోత్రి టైలర్, డిస్కో టైలర్, స్వామి టైలర్, గ్లొసి టైలర్, సిరి టైలర్, సాకేత్ టైలర్, లక్ష్మి టైలర్ పాల్గొన్నారు.

నాటుసారా, బెల్ట్ షాపుల నిరోధంలో పురోగతి

చింతలపూడి ఎక్సైజ్ శాఖ సీఐ అశోక్ వెల్లడి

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి ఎక్సైజ్‌శాఖ పరిధిలో నాటు సారా తయారీ, అమ్మకాలు బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలను నిరోధించటంలో పురోగతి సాధిస్తున్నామని చింతలపూడి ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్ తెలిపారు. బెల్ట్ బాదుడు...! శీర్షికన విశాలాంధ్రలో వచ్చిన కథనంపై ఈయన స్పందించారు. ఈ కథనాన్ని పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ లలిత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్, డిపిఈఓ ఆవులయ్య ఆదేశాలు, సూచనలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీరి సహకారంతో స్వేచ్ఛగా విధులు నిర్వర్తిస్తున్నామని పేర్కొన్నారు. నాటు సారా వల్ల కలిగే అనారోగ్య పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. చింతలపూడి ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు, సిబ్బంది సమిష్టి సహకారంతో నాటుసారా తయారీని, అమ్మకాలను నిరోధించడంలో పురోగతి సాధించామని తెలిపారు. బెల్టు షాపులను నిరోధించటానికి తరచూ దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మాజీగూడెంలోని శిరిడి సాయిబాబా ఆలయం వద్ద బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయాలు చేస్తున్న చిన్న నాగమణిని అరెస్టు చేశామని ఈమె వద్ద మద్యం బాటిళ్లు ఉన్నాయని సీఐ తెలిపారు. ఇటువంటి దాడులు చింతలపూడి ఎక్సైజ్ శాఖ పరిధిలో తరచూ చేస్తున్నామని పేర్కొన్నారు. లైసెన్సు మద్యం దుకాణాలలో ఎటువంటి పొరపాట్లు జరిగినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలను అనుసరించి మద్యం దుకాణాలలో సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేయాలని దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా సారా అమ్మకాలు,బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

మూలకు చేరిన చెత్త సేకరణ సైకిళ్ళు

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక సెయింట్ జేవియర్ హై స్కూల్ ఎదురుగా స్వచ్ఛ సంకల్పం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ సాధన కోసం కేటాయించిన చెత్త సేకరణ ట్రై సైకిళ్లు మూలన పడ్డాయి. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర సాధనలో భాగంగా కొద్ది కాలం క్రితం ఏలూరు కార్పొరేషన్ అధికారులు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరణ కోసం కొన్ని ట్రై సైకిళ్లను డివిజన్ల వారీగా కేటాయించారు. తడి చెత్తలో భాగంగా ఎంగిలి మెతుకులు, కూలిన పళ్ళ ,ఆకులు, కూరగాయలు సేకరించాలి. పొడి చెత్తలో భాగంగా కాగితాలు, ప్లాస్టిక్ పేపర్లు, వాటర్ బాటిల్స్, చెక్క ముక్కలను హానికరమైన చెత్తగా పరిగణించి వేరుగా సేకరించాలి. ఇందుకోసం ట్రై సైకిళ్లలో ప్రత్యేకంగా విభాగాలను ఏర్పాటు చేశారు. వీటిలో వ్యర్థపదార్థాలను పోణంగిలోని



కంపోస్ట్ యార్డుకు తరలించాలి. అక్కడ వీటిని రీసైకిల్ చేయాల్సి ఉంటుంది. గత కొద్ది నెలలుగా స్థానిక సెయింట్ జేవియర్ హై స్కూల్ వద్ద జనం రద్దీగా ఉన్న ప్రాంతంలోనే స్వచ్ఛ సంకల్పం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ ట్రై సైకిళ్ళు రోడ్డు పక్కన పడి ఉన్నాయి. వీటి పర్యవేక్షణను ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఈ ట్రై సైకిళ్లను వెంటనే మరమ్మ తులు చేయించి తమకు అందుబాటులో ఉండేలా చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గ్రామ బహిష్కరణపై కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర -భీమవరం: కులాంతర వివాహం చేసుకున్నందుకు తమ కుటుంబంపై గ్రామ బహిష్కరణ చేసి గ్రామస్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాకలగరువు గ్రామానికి చెందిన వాతాడి ధనుంజరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేటు వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కలెక్టర్ చదలవాడ నాగరాణికి వినతిపత్రాన్ని అందించారు.



యలమంచిలి మండలం బూరుగుపల్లి వాకలగరువు గ్రామానికి చెందిన వాతాడి ధనుంజరావు, వేరే కులస్తురాలైన మౌనికను కులాంతర వివాహం చేసుకున్నందున సంఘానికి జరిమానా కట్టాలని, లేకపోతే గ్రామ బహిష్కరణ చేస్తామని, ఇబ్బందులకు గురి చేస్తూ తమ కుటుంబాన్ని గ్రామ సాంఘిక బహిష్కరణ చేశారని వారు పేర్కొన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని, లేకుంటే అత్యహత్మ చేసుకుంటామని అన్నారు. ఈ కుటుంబానికి దళిత సంఘాలు మద్దతు తెలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ దళితులు వేరే కులస్తులను వివాహం చేసుకుంటే ఇలా బహిష్కరణ చేస్తారా అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్న ప్రయోగం

పార్లమెంట్లో ప్రస్తావించేందుకు ప్రశ్నలు పంపాలంటున్న ఎంపీ మహేష్

విశాలాంధ్ర- ఏలూరు : ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని పార్లమెంట్‌లో అడిగేందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే పార్లమెంటు సమా వేశాల్లో ప్రస్తావించేందుకు ప్రజలు బహిరంగ ప్రశ్నలు తన కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ ఏ సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే

స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారు. ఏ నియోజక వర్గంలోనైనా కొన్ని సమస్యలు నాయకుల దృష్టికి రాకుండానే ఉండిపోతుండగా ఇంకొన్ని సమస్యలు నాయకుల దృష్టికి తెచ్చినా పలు కారణాల వల్ల దీర్ఘకాల పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో తన దృష్టికి రాని, పరిష్కరించాల్సిన సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రశ్నలు ఆహ్వానించటమే కాకుండా, ఎంపికైన వారిని చట్టాలను రూపకల్పన చేసే భారతదేశ అత్యున్నత వ్యవస్థ అయిన పార్లమెంట్ కి ఆహ్వానించి ఒక రోజు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటించారు. ప్రజలు పంపాల్సిన ప్రశ్నలను నేరుగా ఏలూరు క్యాంపు కార్యాలయ ఫోన్ నంబర్స్: ౦91 9618194377, ౦91 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పెదపాడు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెదపాడు: స్కిల్ కాంపిటీషన్స్, క్రీడా పోటీలలో పెదపాడు శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తమ సత్తాను చాటుకున్నారు. ఈ సంద ర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీన పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా

కేంద్రమైన ఏలూరులో స్కిల్ కాంపిటీషన్స్ జరిగాయని అన్నారు. వృత్తి విద్యకు సంబంధించి పది విభాగాలలో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు నాలుగు ప్రాజెక్టులు తయారు చేసి పోటీల్లో పాల్గొన్నా రన్నారు. వీటిలో రెండు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా యని అన్నారు. బ్యాంకింగ్ సిస్టం, టైప్స్ ఆఫ్ ఇన్సూరెన్స్ అనే ప్రాజెక్టులను తమ పాఠశాల విద్యార్థులు కె.అక్షయ, వి. చంద్రశ్రీ, ఎన్. రుద్ర సాయి తేజ, ఆర్.కావ్య శ్రీ లు తయారు చేశారన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక: ఈనెల 8న దెందులూరు మండలం గోపన్న పాలెంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలలోపు విభాగంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన రాపాక శ్యాంసుందర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని తెలిపారు. విజేతలైన విద్యార్థులతో పాటు వారికి సహకరించిన పాఠశాల పిడి కె.నీలవేణి, ఐటి ఉపాధ్యాయులు భాష, రాజేష్‌లను హెచ్ ఎం.వెంకటేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవాన్ని కన్నాపురం రేంజ్ అటవీశాఖ కార్యాల యం వద్ద ఘనంగా నిర్వహించారు. కొద్ది నిమిషాలు సిబ్బంది మౌనం పాటించి, కన్నాపురం ప్రధాన సెంటర్లో

నిర్వహించారు. అటవీ అమరవీరుల త్యాగాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో జే ప్రభాకర్, ఎఫ్ఎస్ఓ లు పొసరావు, కరీం ఎఫ్ బి ఓ లు , ప్రొటెక్షన్ హెల్పర్లు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు. సోమవారం జీలుగుమిల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంతమంది అక్రమ దారులు తన పేరు ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని తెలిపారు . తన పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు .అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తదితరులు పాల్గొన్నారు.

కోకో జిల్లా జట్టుకు ఎన్.ఆర్.పి. అగ్రహారం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఉండి : కోకో అండర్ 14, 17 స్కూల్ గేమ్స్ విభాగంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టుకు ఎన్ ఆర్ పి అగ్రహారం స్కూల్ విద్యార్థులు ఎంపికై నట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. దెందులూరు మండలం గోపన్నపాలెం వ్యాయామ విద్య కళాశాలలో శనివారం నిర్వహించిన జిల్లా జట్టుకు తమ స్కూలు విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు సోమవారం స్కూల్ ప్రాంగణంలో జరిగిన అభినందన సభలో తెలిపారు. జిల్లా జట్టులో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అండర్ 14 విభాగంలో గోపవరపు మోహన్ ఏడో తరగతి, కర్రి సాయి శ్రీ అంజలీదేవి తొమ్మిదవ తరగతి, అండర్ 17 విభాగంలో పాలవలస సురేఖ పదో తరగతి ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులకు వారికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, అభినందించారు.

రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో మాంటిసోరి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తణుకు : 37వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని స్థానిక మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల డైరెక్టర్ అనపర్తి ప్రకాష్‌రావు తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన ఈ పోటీల్లో రోలర్ హాకీ జూనియర్ విభాగంలో గూడూరి వేణుగోపాల్, ఇన్ లైన్ హాకీ వివాహంలో గంటి జస్వంత్ రజిత పతకాలు సాధించినట్లు వివరించారు. అండర్ 12 క్యాడేక్ట్ విభాగంలో భోగ మోక్షిత్ మైత్రి దాస్ ,అండర్ 15 సబ్ జూనియర్ విభాగంలో పొట్ల అమూల్య, అండర్ 12 రోలర్ హాకీ విభాగంలో ఆరుగురు విద్యార్థులు, అండర్ 15 సబ్ జూనియర్ విభాగంలో ఏడుగురు విద్యార్థుల కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని దేహ దారుధ్యాన్ని కలగచేస్తాయని అన్నారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన కోచ్ భార్గవ్, ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ప్రధానోపాధ్యాయిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - ఉండి : ఈ నెల 11,12 తేదీల్లో రెండు రోజులపాటు ఆర్.జి.ఎస్.ఏ. ప్రణాళికను అనుసరించి 2025- 2026 గ్రామ పంచాయతీల సొంత ఆదాయాల పెంపుదల గురించి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే శిక్షణ తరగతులకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. సర్పంచులు ,కార్యదర్శులు తమ ఆధార్ కార్డుతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: గణపవరం మండలాన్ని యధావిధిగా పశ్చిమ గోదావరి జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రొక్కాల నాగ బుజ్జి కోరారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో అనురాధకు వినతి పత్రం అందజేశారు. ఏలూరు జిల్లాలో గణపవరం మండల చివరి గ్రామాలకు 70 కిలోమీటర్ల దూరంలో ఏలూరు ఉందని , భీమవరం కేవలం 20 కిలో మీటర్ల దగ్గరగా ఉందని అన్నారు.

ఏలూరు వెళ్లటానికి గణపవరం మండల ప్రజలు దూరమై ఇబ్బందులు పడతారన్నారు. గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కొనసాగాలని ప్రజలు కోరారు.

స్వామివారికి రూ. 7లక్షల ఆదాయం

విశాలాంధ్ర- భీమవరం టౌన్: భీమవరం గునుపూడిలో వేసి చేసియున్న శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో 20వ రోజు సోమవారం శ్రీ స్వామివారి ఆలయానికి సుమారుగా 25 వేల మంది భక్తులు విచ్చేశారు, దర్శనముల ద్వారా రూ. 6,88,950, లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.45, 000 వెరసి మొత్తం రూ. 7,33,950 ఆదాయం వచ్చింది. శ్రీ స్వామివారి నిత్య అన్న దానంకు రూ. 1, 34,262 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో తెలిపారు.

ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - వీరవాసరం: కళ్లెదుట జరుగుతున్న అన్యాయాన్ని,అక్రమాలను దుర్మార్గాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రతికా విలేకర్లకు ఉంటుందని, విలేకర్లపై దాడులు చేయడమంటే పత్రికా స్వేచ్ఛను హరించడమేనని సిపిఎం రాష్ట్ర కమిటి మాజీ సభ్యులు జుత్తిగ నరసింహ మూర్తి తెలిపారు. చిలమత్తూరు మండల ప్రజాశక్తి విలేకరి శంకర్ పై జరిగిన దాడిని సిపిఎం వీరవాసరం మండల శాఖ తీవ్రంగా ఖండించింది. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వీరవాసరం బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం ఎంఎల్ఏ బాలకృష్ణ అనుచరులు నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారంటూ ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురించినందుకు జీర్ణించుకోలేని టిడిపి మండల నాయకులు నాగరాజు యాదవ్, అతని కుమారుడు హరీష్ తదితరులు విలేకరిపై దాడికి పాల్పడ్డారని, తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు బాలం విజయకుమార్, యండమూరి సుబ్బారావు, తాళ్ళూరి రాము, యాళ్ళబండి నారాయణమూర్తి, కిల్లాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొండ్రు

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : శ్రీకృష్ణా యాదవ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా కొండ్రు శ్రీనివాస్, కార్యదర్శులుగా గోరిపర్తి త్రినాథ్, కిలారి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బైపాస్ రోడ్డులోని కృష్ణ దేవాలయంలో సోమవారం జరిగిన సంఘ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు గోరిపర్తి సత్యనారాయణ, ఎంవి అప్పాజీ, నమ్మి రామకృష్ణ, గండమని శివరాం, కందుల హనుమ, పెద్దిరాజు, గొలగాని నరసింహరావు, మీ వెంకటేశ్వర్లు, యలమంచిలి శ్రీను, కర్రి ప్రసాద్, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VEGESNA V S S RAJU (New Name), S/o. Vegesna Singaraju, Previously Called **SATYANARAYANA RAJU VEGESNA (Old Name),** Resident of D.No:27-17-85/8/11, Flat No.604, Anjani Heights, ASR Nagar, ASR Kalyana Mandapam Road, Bhimavaram, W.G.Dt., Pin:534202, Andhra Pradesh. I have changed my name from **SATYANARAYANA RAJU VEGESNA (Old Name)** To **VEGESNA V S S RAJU (New Name)** for all practical purposes.

డిసెంబర్ 13న లోక్‌అదాలత్

విశాలాంధ్ర - ఏలూరు : భీమడోలు కోర్టు పరిధిలోని దెందులూరు, భీమడోలు, ద్వారకా తిరుమల మండలాలకు సంబంధించిన కేసుల పరిష్కారం నిమిత్తం డిశెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు భీమడోలు మండలి లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్, సివిల్ జడ్జి యస్.ప్రియదర్శిని నూతక్కి తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియదర్శిని మాట్లాడుతూ రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు కేసులు, చిట్, ఫైనాన్స్‌కు సంబంధించిన కేసులు, టెలిఫోన్ బకాయిలు, పంచాయతీ పరిధిలోని ఇంటి, నీటి పన్ను వివాదాలు ఈ జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరుగుతుందన్నారు.

కత్తితో దాడి : ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మలగుంట పాలెం లో కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి చేయడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే అత్తిలి మండలం మంచిలి గ్రామానికి చెందిన రామచంద్రరావు తన మేనమామ కృష్ణతో కలిసి తన భార్య శ్రీలక్ష్మి, మామ సత్యనారాయణ, బావమరిది రాజేష్ లపై కత్తితో దాడి చేయడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పాలకోడేరు ఎస్సై మంతెన రవి వర్మ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం భీమవరంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. స్థలాన్ని భీమవరం డీఎస్పీ జయ సూర్య పరిశీలించారు. దాడికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గండిగూడెం రోడ్డు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: టి నరసాపురం పంచాయతీలోని గండిగూడెం ప్రధాన రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద కొరివి శేషారావు గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ తమ గ్రామంలో సుమారు నాలుగు వందల యాభై కి పైగా కుటుంబాలు వ్యవసాయం ప్రధాన వృత్తిగా జీవిస్తున్నాయని తెలిపారు. రహదారి గుంతలమయంగా మారడంతో ప్రయాణానికి ఇబ్బంది కలుగు తుందని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రావాలన్నా వచ్చే పరి స్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాగం వెంకటేశ్వరరావు, మన్యం వెంకటేశ్వరరావు, కొరివి వెంకటేశ్వరరావు, కొరివి నాగేశ్వరరావు, పిన్నిబోయిన వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి వినోద్,రాగం సత్యనారా యణ, పొదిల రామారావు, పొదిల చిన్ని, ఊడా కునయ్య, కొండపల్లి రాము, కొరివి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు శిక్షణ

విశాలాంధ్ర - చింతలపూడి రూరల్: గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరు లను పెంపుదల చేసుకునే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు చింతలపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కామేశ్వరి తెలిపారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 11,12 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చింతలపూడి మండల పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు బొర్రంపాలెం విద్యార్థులు

విశాలాంధ్ర-టి నరసాపురం: బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.సంధ్య, సిహెచ్ చైతన్య, బి. ప్రేమ్ కుమార్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఆలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 8వ తేదీన గోపన్నపాలెంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఈ నెల 22వ తేదీన అనకాపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

సిపి బ్రౌన్‌కు కమిషనర్ రాహుల్ మీనా నివాళులు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రపంచానికి తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేసిన మహనీయుడు సిపి బ్రౌన్ అని కమిషనర్ రాహుల్ మీనా కొనియాడారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలుగులో మాట్లాడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిపి బ్రౌన్ తెలుగు భాషను ప్రేమించారని, తెలుగు భాష కోసం తన జీతాన్ని, జీవితాన్ని త్యాగం చేశారన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషకు సిపి బ్రౌన్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ డైరెక్టర్(అమృత్) రామారావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈలు మదర్షా అలీ, మాధవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అప్పన్న చెరువు వేలంపాట

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో మిర్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల అప్పన్న చెరువు వేలం పాట సోమవారం నిర్వహించారు. ఇప్పటికే ఈ చెరువు వేలం పాట ఒకసారి వాయిదా పడిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా కార్యదర్శి లోవరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కి సంబంధించిన అప్పన్న చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకునే హక్కును 2025-26,2026-27, 2027-28 మూడు సంవత్సరములకు సోమవారం బహిరంగ వేలం పాట నిర్వహించగా బొల్లి శ్రీనివాసరావు 21 లక్షల పదివేలకు పాట దక్కించుకున్నారు అని అన్నారు. గత పాట 18 లక్షలకు వెళ్లగా నేడు మూడు లక్షలు పెరిగింది అని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం పాట దారులకు చెరువు పై హక్కులు ఉంటాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు సత్యవతి, పంచాయితీ సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు విరాళం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం మానవతా సంస్థకు దేవరపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గన్నమని కోనయ్య కుమారులు గన్నమని వెంకటేశ్వరరావు గన్న మణి శ్రీనివాస్, గన్నమణి హరికృష్ణ సోమవారం దేవరపల్లి మానవతా సంస్థకు తన తండ్రి జ్ఞాపకార్థం 1 లక్ష రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ మానవతా సంస్థ చేస్తున్న సేవలు తాము గుర్తించి సహకారం అందిస్తున్నామని హరికృష్ణ తెలిపారు

ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - గోపాలపురం : తుఫాను ప్రభావంతో ముంపునకు గురైన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని జెసి మేఘ స్వరూప్ రైతులకు తెలిపారు. సోమవారం మండలంలోని చిట్యాల వెంకటాయపాలెం గ్రామ పరిసరాలలోని తుఫాను కారణంగా ముంపుకు గురైన వరి పంట పొలాలను జెసి స్వరూప్ ఆర్డీఓ రాణి సుస్మిత పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంట పొలాలు ముంపు గుగురైన రైతులు తమ ఆవేదనను జేసీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి ఏడాది వర్షాకాలం కొవ్వాడ కాలవ ముంపు వల్ల చిట్యాల, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి గ్రామాలలోని వేలాది ఎకరాలు పంటకు గురవుతున్నాయని ప్రతి ఏడాది రైతులు నష్టపోతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల గ్రామంలోని స్మశాన వాటిక ముంపునకు గురవుతుందని ఆ కాలంలో చనిపోయిన శవాలను ఖననం చేయటం ఇబ్బందికరంగా మారుతుంది అన్నారు. ప్రభుత్వం సహకరించి స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, కొవ్వాడ కాలువ ముంపును నివారించేందుకు శాశ్వత ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని మెమోరాణం జెసి ఆర్డీవోలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నూతంగి దొరబాబు, రైతులు పాల్గొన్నారు.

రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేవలం 9వ డివిజన్లోనే సుమారు రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వాటిలో కొన్ని పనులు పూర్తయ్యి ప్రారంభోత్సవం చేసుకోగా, మరికొన్ని పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక 9వ డివిజన్ మహాలక్ష్మీ అమ్మ వారి ఆలయం రోడ్డులో రూ. 14 లక్షలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 9వ డివిజన్ కు సంబంధించి ఇంకా రూ. 36 కోట్లతో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ డివిజన్లోనే రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయగా, ఇంకా రూ. 36 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉందని, తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఈ విషయాలను గుర్తించామని, గత వైకాపా పాలకులు ఐదేళ్ల ఏం చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తునామన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సారధ్యంలో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - దేవరపల్లి : మండలం ఎర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని ఎస్కే మనీషా కె లతీక శుభశ్రీ ఇటీవల జరిగిన సెపక తక్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల చత్రపతి శివాజీ సోమవారం తెలి పారు. టి అనుష క్రికెట్లో జిల్లా కాంపిటేషన్లో ఎంపికైనట్టు తెలిపారు. ఎస్ సింగ భవాని కోకో 200 మీటర్లు షార్టుట్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు ఆయన తెలి పారు. జి గోపిక ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వక్ర త్వం కిన్ పోటీ లలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి వచ్చినట్టు ప్రిన్సిపాల్ శివాజీ తెలిపారు. కళాశాలలో జరిగిన కార్యక్రమం లో విద్యార్థిని అభినందిస్తూ స్వీట్లు అందజేసి ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందజేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వీరసత్యం కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కళాశాల అధ్యాప కులు, సిబ్బంది అభినందించారు.

ప్రకృతి వ్యవసాయ పంటలు ఆరోగ్యం : ఆర్డీవో

విశాలాంధ్ర - కొవ్వూరు : రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులను ప్రోత్సహించాలని వీటిని విరివిరిగా వాడేలా రైతులని చైతన్య పరచాలని ఆర్డీఓ రాణి సుస్మిత సూచించారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం నందు "ధర్తి మాత భచావో నిగ్రాని సమితి " కార్యక్రమం ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆర్డీవో మాట్లాడుతూ అందరు మండల టీం ఆఫీసర్స్ కి, సొసైటీ సబ్ ఆఫీసర్స్ కి ఆర్గానిక్ ఫార్మింగ్ వలన మన ఆరోగ్యం మన కుటుంబాల ఆరోగ్యాలు కాపాడుకోవచ్చు అని , ఆర్గానిక్ ఫార్మింగ్ గురించి చెప్పాలని తక్కువ ఫర్టిలైజర్స్ , పాడిపశువులతో వొచ్చే వ్యర్ధలతో వ్యవసాయం చేసి పర్యావరణాని మనల్ని మనం కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్. శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి, గంగాధర్ కోఆపరేటివ్ సుబ్బారావు , ఎరువుల కంపెనీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత విద్యార్థినులను కలిసిన జవహర్

విశాలాంధ్ర - తాళ్లపూడి : వేగేశ్వరపురం హైస్కూల్ విద్యార్థినిలు స్కూల్ నుంచి స్వగ్రామం బల్లిపాడు వెళ్లే సందర్భంలో వేగేశ్వరపురం కాలేజి బస్టాండ్ వద్ద జరిగిన బైక్ ఢీకొన్న ఘటన లో గాయాలపాలై తాళ్లపూడి సాయి స్పూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి వర్యులు కె.ఎస్. జవహర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యం లోనే జవహర్ అభిమాని నామా సురేంద్ర కుమార్ బాధిత పిల్లలకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

ఉపయోగం లేని ప్రభుత్వ సంస్థలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : అధికార దుర్వినియోగ నేరాలకు యావజ్జీవ కారాగార శిక్షలు అమలు చేసే విధంగా నూతన చట్టాలను అమలు చేయా లని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు ..ప్రభుత్వంలో అనేక శాఖలు పని పాటు లేకుండా నిద్రావస్థలో జోగుతున్నా యని, కేవలం జీతాలు తీసుకోవటానికి , అవినీతి సొమ్ములు దోచుకోవటానికి , ప్రభుత్వ నిధులను స్వాహా చేయటానికి మాత్రమే ఆ శాఖలు పని చేస్తున్నాయన్నారు. కొన్ని శాఖలు ప్రజలతో సంబంధం లేకుండా భాధ్యతారాహిత్యంగా కాలక్షేప విధులు నిర్వహిస్తున్నాయని, అలాంటి ప్రభుత్వ శాఖలు వల్ల ప్రజా ధనం తీవ్రంగా నష్ట పోతుందని, కొన్ని ప్రభుత్వ శాఖలు ఉన్నట్టో లేనట్టో కూడా తెలియని స్థితిలో ఉన్నాయన్నారు. సంబంధిత అధికార ఉన్నత యంత్రాంగం చోద్యం చూస్తూ, ప్రేక్షక పాత్రకు పరిమితం అవుతున్నాయని, అలాంటి ప్రభుత్వ శాఖలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే రద్దు చేయాలని, లేకుంటే ప్రభుత్వ సంస్థల పట్ల ప్రజలకు విశ్వాసం కోల్పోయి అక్రమాలకు కేంద్ర బిందువుగా మకిలి పట్టిస్తున్నారనే వ్యతిరేకత ఏర్పడుతుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణ మూర్తి, సిమ్మా దుర్గారావు, దుద్దే సురేష్, వర్దనపు శరత్ కుమార్, దోషి నిషాంత్, దుద్దే త్రినాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు, వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళి కృష్ణ, చల్లా సాంబశివ రావు, కందివలస రమణ, కందివలస హైమావతి , చల్లా అఖిల్ అడపా శేషగిరి, మాసా అప్పాయమ్మ ,మాసా కమల, నాగూరు దుర్గ, తదితరులు పాల్గొన్నారు .

పాఠశాలల వద్ద పోలీస్ పర్యవేక్షణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : మండలంలో ఇటీవల జరిగిన స్కూల్ విద్యార్థులు ఎదుర్కొన్న ప్రమాద కర సంఘటన నేపథ్యంలో స్కూల్స్ వద్ద నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ వెల్లడించారు. స్కూల్ ముగించే సమయంలో వివిధ పాఠశాలల వద్ద పోలీస్ పర్యవేక్షణ ప్రారంభించారు. కుర్రకారు నడుపుతున్న బైకులు నిలిపి పూర్తి స్థాయిలో విచారణ జరుపుతూ, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై తన సిబ్బంది తో పర్యవేక్షణ చేపట్టారు.

అనపర్తి ప్రసాద్‌కు పితృ వియోగం

విశాలాంధ్ర - తాళ్లపూడి : మండలంలోని రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్‌కి పితృ వియోగం జరిగింది. మండలం లో టీడీపీ సీనియర్ నాయకులు అయిన అనపర్తి పరమేశ్వరరావు (80.సం.) సోమవారం మృతి చెందారు. టీడీపీ పార్టీకి పలు సేవలు అందించి సర్పంచ్ గాను, ఎంపిటిసిగా ప్రజలకు సేవలు అందించారు. ఈయన మృతి చెందడం పట్ల పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలియ చేశారు. ఈ సమాచారం అందుకున్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరై పరమేశ్వరావు మృత దేహంపై పసుపు రంగు ఖండువా కప్పి నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయికి గోపాలపురం విద్యార్థులు

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యా ర్థులు "ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా" ఫుట్ బాల్ అండర్ 14,అండర్ 17పోటీ లలో తమ సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయి రాలు పి. వెంకట కనకదుర్గ తెలిపారు. బాలురు బాలికల విభాగంలో దేవరపల్లి లో జరిగిన పోటీలలో "రాష్ట్రస్థాయికి" ఎంపికైనట్లు ఆమె తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ క్రీడలతో దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆమె అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు బి. వర్షిత, కే. శ్రీనివాస్, జి. దుర్గా నాగేశ్వరరావు, జి. రాజకుమార్, పి. ఈశ్వర సాయి, ఎస్. హెలీనాలను, వ్యాయామ ఉపాధ్యా యులు ఇ.రత్న రాజు, టి.సురేష్, డి. అశోకను ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు మండల శాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావు అభినందించారు.

గ్రంధి అప్పలరాజుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా పనిచేస్తున్న "గ్రంధి అప్పలరాజు "విఐటి-ఏపి యూనివర్సిటీ అమరావతి నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా సునీల్ కుమార్ సింగ్ నేతృత్వంలోని "గ్రంధి అప్పలరాజు" సమర్పించిన "థీసిస్ శీర్షిక : "ఫీచర్ ఎఫిసెంట్ వెక్టర్ ఆప్టిమైజషన్ ఫర్ ఇంట్యూషన్ డిటెక్షన్ సిస్టమ్ యూజింగ్ మెటా హెరిస్టిక్ మెథడ్స్,"అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా గ్రంధి అప్పలరాజు "భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి సురేష్, విభాగాధిపతి డా టి సుధారాణి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది "డా గ్రంధి అప్పలరాజు"కు అభినందనలు తెలిపారు.

అందరూ కలిసికట్టుగా ఉండడానికే కార్తీక వన సమారాధనలు

రూ.5 వేలు విరాళం అందజేసిన వైసిపి నేత మురళి రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అందరూ కలిసికట్టుగా ఉండడానికే కార్తీక మాసంలో ఈ కార్తిక వన సమారాధనలు నిర్వహిస్తారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసా పురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కాపు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమం వెల్దుర్తి రోడ్ రాజు తోటలో 7వ వార్షికోత్సవం కాపు కార్తీక వనసమారాధన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వన సమారాధనలో మురళి రాజు అతిథిగా పాల్గొన్నారు. అందరితో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన ఆయన కాపు యువత కమిటీకి తమ ట్రస్ట్ తరుపున రూ.5 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సమయం సరిపోదన్నట్టు గడుపు తున్న కాలంలో అందరినీ ఒకే చోటకు చేర్చి వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. వన సమా రాధనలో నిర్వహించడం ద్వారా కుటుంబాల మధ్య ఐక్యత నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాత బాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వ ల దొరబాబు, నల్ల వెంకటేష్, కాపు యూత్ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు. అనంతరం ఒమ్మంగి గ్రామంలో తోలేటి శేఖర్ స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమంలో మురళి రాజు పాల్గొని స్వాములకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంట గంగాబాబు, నార్లంక వెంకన్న బాబు, ముమ్మిడి వీరబాబు, బాబ్జి, విశ్వనేల బాబులు, సుంకర తమ్మారావు, శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No. 18/2025

Between:
శ్రీ కాకరపర్తి మునేశ్వరరావు **-పిటీషనరు**
మరియు
మేణ్ణి శ్రీధర్, వగయిరా **-రెస్పాండెంట్స్**

To: రెస్పాండెంట్స్:
1) మేణ్ణి శ్రీధర్, S/o. కేశవరావు, హిందూ, పు॥, సా॥ గోపవరం, గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా, KSCJCJ
2) మేణ్ణి కేశవకుమార్, S/o. శ్రీధర్, హిందూ, పు॥, సా॥ గోపవరం, గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా, KSCJCJ
మైనరు అయినందున గార్డియన్ మరియు తల్లి మేణ్ణి గంగాభవాని
3) సిద్ధన సతీష్, S/o. అప్పారావు, హిందూ, పు॥, పోలవరం, పోలవరం మండలం, ఏలూరు జిల్లా, KSCJCJ
4) అఫీషియల్ రిసీవరు, జిల్లా కోర్టు, ఏలూరు, ELR SCJC.

యీ నెంబరు పిటీషనులో మేణ్ణి శ్రీధర్‌ను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ (Declare) చేస్తూ మరియు ఇతర పరిహారములు కోరుచూ పిటీషను దాఖలు చేయగా, **ది. 14-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారు ఎదుట ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్ననూ తెలియచేసుకోవలెను.

గర్రే శ్రీనివాసరావు
పిటీషనరు తరపు న్యాయవాది
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
ది.28-10-25 సెల్:9912211555

విజయవంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు అవకాశం

- కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి, శిక్షణా అంశాలపై దృష్టి పెట్టడం ద్వారా భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణా సంస్థను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, యూనియన్ బ్యాంకు ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. వివిధ అంశాలపై శిక్షణ పొందేందుకు వచ్చిన మహిళలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించి, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇచ్చే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వ

ర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధని ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ స్వయం ఉపాధి, శిక్షణా కార్యక్రమంలో 19 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ స్త్రీ, పురుషులకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మగ్గం పనులు, సీసీటీవీ కెమెరాల అమర్చడం, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషన్ రీపేర్, హౌస్ వైరింగ్, మొబైల్ రిపేరింగ్, హౌస్ ఆయా వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి 2 సంవత్సరాల వరకు యూనియన్ బ్యాంకు రుణాల మంజూరులో సహాయం చేస్తుందన్నార. గ్రామీణ నిరుద్యోగ యువత అందరూ ఈ స్వయం ఉపాధి, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నాబార్డ్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి మంజూరు చేసిన రూ.4.35 లక్షల గ్రాంట్ మంజూరు లేఖను నాబార్డు డీసీఎం వైఎస్. సోమినాయుడు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ బీజీఆర్. నాయుడు, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్‌ఎస్వీ. ప్రసాద్, రీజినల్ కార్యాలయ చీఫ్ మేనేజర్లు ఎస్ రవి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

"వికాస" ఆధ్వర్యంలో నేడు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ మంగళవారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్,కాకినాడ"లో హెచ్‌సిఎల్ (స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. హెచ్‌సిఎల్ (స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెట్‌వర్క్ ఇంజనీర్, డెస్కటాప్ ఇంజనీర్, ఎల్1 సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు బిటెక్ (ఆల్‌స్ట్రీమ్స్), బిసిఎ, ఎంసిఎ 2019 నుండి 2025సం.ల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు అలాగే ఎడ్యుకేషన్‌లో ఒక సం. అంతరాయం ఉన్నా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చును. ఎంపికైన అభ్యర్థులకు ఆరు నెలలు ట్రైనింగ్‌లో రూ.2.2లక్షలు నుండి రూ.2.5లక్షలు జీతం ఉంటుంది. ట్రైనింగ్ అనంతరం రూ.3.5లక్షలు నుండి రూ.3.8లక్షలు జీతం ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 11వ తేదీ మంగళవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావెలను. మరిన్ని వివరాలకు 7799376222 డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.వికాసజాబ్స్.కం సంప్రదించవలెను.

పూజ కార్యక్రమాలలో అయ్యన్నపాత్రుడు దంపతులు, ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం పెడపర్తి శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో "కార్తీక మాసం సందర్భంగా 41 రోజుల పాటు నిర్వహిస్తున్న శ్రీ రుద్రయాగ - చండీయాగ - నవగ్రహయాగ మహాకోటి బిల్వార్చన - కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్ని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు,వారి కుటుంబ సభ్యులు,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.ఈ కార్యక్రమంలో అనపర్తి కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నవంబర్ 12, 13వ తేదీ ఉదయం 9 గంటల నుండి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ శిబిరాన్ని ఆడ్వెంట్స్ గ్లోబల్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో, ఫౌండర్ చైర్మన్ భూపతి రాజా పండేటి సమ న్వయంతో కిమ్స్ అమలాపురం, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహిస్తు న్నాయి. ఈ శిబిరానికి ప్రధాన అతిథిగా చైర్మన్ చైతన్య రాజా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించ నున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశ గా ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరమని తెలి పారు. వైద్య నిపుణులు మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో రొమ్ము క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ వ్యాధులు విస్తృతంగా కనిపిస్తున్నా యని పేర్కొన్నారు. ప్రారంభ దశలో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధులను సమయా నికి గుర్తిం చి ప్రాణాలను కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు. ఈ శిబిరంలో మహిళలకు రొమ్ము క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ పరీక్షలు, పురుషులకు ప్రోస్టేట్, లంగ్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చబడనున్నాయి. వైద్య నిపుణుల ఆధ్వర్యంలో శరీర పరీక్షలు, ఆరోగ్య సలహాలు, తగిన సిఫార్సులు ఇవ్వ బడతాయి. ఈ కార్యక్రమంలో డా ఆర్‌వి రమేష్, డా ఎస్ శ్రీధర్, డా రాజు నారాయణ, డా అలెన్ మిడ్డా తదితరులు పాల్గొననున్నారు. క్యాన్సర్ వ్యాధి గురిం చి ప్రజల్లో అపోహలు తొలగించడంతో పాటు, సమ యానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలనే చైతన్యం కలిగించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ఆలయంలో భక్తుల సందోహం

విశాలాంధ్ర, ఆత్రేయపురం: మండలంలోని ర్యాలీ గ్రామంలో వెలసిన పురాతనమైన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం తన విశిష్టతతో ప్రసిద్ధి గాంచింది. భక్తులకు ముందుభాగంలో పురుషుని రూపంలో, వెనకభాగంలో స్త్రీ రూపంలో దర్శనమిచ్చే స్వామి వారు ప్రతి ఏడాది కార్తీక మాసంలో విశేషంగా పూజలతో అలరారుతారు.ప్రత్యేక పూజలు, అకృత్యాలు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకట రమణ మూర్తి, శ్రీనివాస్, దత్తు అధికారులు భక్తులకు తీర పూర్తిగా సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు భక్తులు పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవస్థానంలో ప్రత్యేక తీర్థప్రసాదాల పంపిణీ చేశారు.

నగర శుభ్రతలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలోని మహాలక్ష్మీనగర్, మేకల కబేళా, ముత్తా నగర్ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కెటి సుధాకర్ సోమ వారం విస్తృతంగా పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా రోడ్లపై చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు నిండిపోవడం, మురికినీరు రోడ్లపైకి రావడం వంటి సమస్యలను గమనించి, సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీటి నాణ్యతను కూడా ఇంచార్జ్ కమిషనర్ పరిశీలించి, క్లోరిన్ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అన్నమ్మగాటి సెంటర్ ప్రాంతంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడి ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్డు మీద వేయకుండా, పారిశుధ్య కార్మికుల చేతిలోనే అందించాలని సూచించారు. నగర శుభ్రతలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవ హరించి కార్పొరేషన్‌కు సహకరించాలని ఆయన కోరారు. ఈ పరిశీలనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డిఇ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వైఎస్ఆర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి సోమవారం శారదమ్మగుడి సమీపంలోని కార్పొరేషన్ కార్యాలయ సమావేశం హాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కెటి సుధాకర్ ఆదేశించారు.

వైస్ కెప్టెన్‌గా శ్రీవాగ్దేవి పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర - అమలాపురం : నవంబర్-2025 మొదటి వారంలో అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతంలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి సెపక్ తక్రా స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించింది. ఈ జట్టు తరపున ఆడిన శ్రీవాగ్దేవి పాఠశాల విద్యార్థి బండారు వెంకట అజిత్ చంటి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి మన రాష్ట్రం తరపున ఎంపిక అయ్యాడు. అంతే కాకుండా మన రాష్ట్ర జట్టుకి వైస్ కెప్టెన్‌గా కూడా ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠ శాలలో జరిగిన అభినందన సభలో ప్రతిభ కన బరిచిన అజిత్ చంటిని, వారి తల్లిదండ్రులు బండారు వెంకటరెడ్డి నాయుడు, బండారు సత్య రాణిలను పాఠశాల డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ ఎస్ శ్రీరామ చంద్రమూర్తి, పాఠశాల హెచ్ఎం పి సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఏ రంగంలో అభిరుచి ఉంటే ఆ రంగంలో లక్ష్యం పెట్టుకుని నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, తోటి విద్యార్థులు అందరూ కూడా అజిత్ చంటిని మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభినందించారు.

ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలి

విశాలాంధ్ర - ఆలమూరు : జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పు గోదావరి జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల ఉప సంఘంలో ఉన్న ఏడుగురికి రిజిస్టర్ పోస్టులుచేశామన్నారు. అలాగే ఉప సంఘం సభ్యులు నిమ్మల రామానాయుడుని పాలకొల్లు వారి ఇంటి వద్ద కలిసి వినతి పత్రం ఇచ్చామని, జెఏసి నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలకు జిల్లా కేంద్రం, పరిపాలన కేంద్రములు అయిన అమలా పురం, ముమ్మిడివరం సుమారు 50 నుండి 60ఉంది అని కానీ ప్రజల సౌలభ్యం మేరకు రాజమండ్రి దూరంలో ఉందని అన్నారు. అలాగే విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కూడా తూర్పుగోదావరి జిల్లాలో మెండుగా ఉన్నాయని అన్నారు. నదులకు, పర్వతాలకు ఇవతల ఉన్న ప్రాంతాలను రాజ్యాంగా విరుద్ధంగా కొత్తపేట నియోజకవర్గంలో కలిపారు. అయితే నియోజకవర్గం ఏదైనా మాకు పర్లేదు కానీ మా మండలాన్ని మాత్రం తూర్పుగోదావరి జిల్లాలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు కొప్పనాతి శ్రీనివాస రావు, కొండె రామకృష్ణ, సత్తిబాబు, కొత్తియ్య, చంద్రశేఖర్, రవికుమార్, శామ్యూల్, విశ్రాంత ఉపాధ్యాయులు యేసురాజు మాస్టర్, లక్ష్మణరావు మాస్టర్, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

అటల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచాలి

విశాలాంధ్ర - ఆలమూరు : అటల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని అభివృద్ధి చేయవచ్చునని పాల్ ల్యాబ్స్ స్టేట్ కో ఆర్డినేటర్ బి కిషోర్‌బాబు, టీచ్‌టూల్ స్టేట్ అబ్జర్వర్ మాధవీలతలు పేర్కొన్నారు. ఆలమూరు మండలం మూలస్థానం జెడ్పీ ఉన్నత పాఠశాలను వారు సోమవారం సందర్శించారు. పాఠశాలలో అటల్ ల్యాబ్ వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి, సైన్స్ టెంపర్‌మెంట్‌ను డవలప్ చేయడానికి అటల్ ల్యాబ్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అటల్ ల్యాబ్స్ వినియోగాని పెంచేందుకు తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. అటల్ ల్యాబ్స్ వినియోగించడం వలన కలిగే లాభాలను వివరించారు. పాల్ ల్యాబ్స్ వినియోగంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తృతీయ స్థానంలో ఉంద న్నారు. మూలస్థానం పాఠశాలకు మంజూరైన పాల్ ల్యాబ్ ఎలక్ట్రిఫికేషన్ వర్క్స్‌ను ఆయన పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అటల్, పాల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచాలని హెచ్ ఎం అన్నపూర్ణాదేవికి సూచించారు.

పచ్చని సాగుభూములు బీడుల్లా మారిపోయాయి

- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - అల్లవరం : కొమరగిరిపట్నం నాలుగవ నెంబర్ పంట కాలువ ఆయకట్టు పంట భూములు బీడు భూముల్లా మారిపోయాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంచ నది డ్రైన్ నుండి అనాధికారంగా ఉన్న తూరలు నుండి ఉప్పునీరు పచ్చని వరి సాగు భూముల్లోకి రావడంతో పంట భూములన్ని బీడు భూముల్లా మారిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఆనాడు కాటన్ దొర ధవలేశ్వరం బ్యారేజీ ద్వారా తీర గ్రామాలు శివారు వరకు పంట నీరు వరి భూములకు పూర్తి స్థాయిలో నీరు అందించి బీడు భూములను పచ్చని పొలాలు తీర్చిదిద్దారు. ఈనాడు అధికారుల నిర్లక్ష్యం వల్ల పంట భూములు బీడు భూముల మారిపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి జిల్లా యంత్రాంగమంతా అందుబాటులో ఉన్నప్పటికీ రైతుల సమస్య పరిష్కారం చేయడంలో అధికారులు విఫలమవుతు న్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆయకట్టు పంట భూములు బీడు భూముల మారకుండా చర్యలు తీసు కోవాలని రైతులు తెలుపుతున్నారు. లేకుంటే మళ్ళి పురం మండలం, కేసనపల్లి, కర్వాక, శంకలగుప్పం ఆయా ప్రాంతాల్లో ఉప్పునీరికి కొబ్బరి తోటలు సైతం పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిస్థాయిలో నష్టపో యారు. అలాగే మా ప్రాంతంలో పంట భూములు, కొబ్బరి తోటలు ఉప్పునీరు వలన దెబ్బ తినకుండా అధికార యంత్రాంగం, నాయకులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరి ప్రార్థిస్తున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మామిడికుదురు : పాశర్ల పూడిలంక గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.60 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు స్థానిక సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో ఎంతో కాలం నుంచి అధ్వాన్నంగా ఉన్న సుమారు 800 మీటర్ల మేర మెటల్ రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ పరిధిలో చాలా వరకు రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మిగిలిన రోడ్లను కూడా ఆధునీకరించే దిశగా దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ కోలా సత్తిబాబు, తెలగారెడ్డి బులి ఏసు, స్థానికులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

విశాలాంధ్ర - అమలాపురం : నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండని హితవు పలికారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ల కదలికలపై, కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంటుందని , భవిష్యత్తులో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, రౌడీ షీట్‌ను రద్దు చేయకుండా మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. జీవితంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఉన్న అవకాశాలను, ఉపాధి మార్గాలను వారికి సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నగరంలో సర్ సివి రామన్ స్కూల్లో స్వర్గీయ రవణం రాంబాబు ఆశయం పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడం అయన ఆశయానికి అనుగుణంగా సోమవారం సర్ సివి రామన్ స్కూల్లో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అమలాపురం పట్టణ అధ్య క్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, సిపిఐ నాయ కుడు కే సత్తిబాబు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, చింతలపూడి సొసైటీ ఇంచార్జ్ ఎన్ వెంకట్రామరాజు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధా గణపతి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి మరియు సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు చెల్లింపు

విశాలాంధ్ర - మామిడికుదురు : నగరం పీఏసీఎస్ 2025 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాత్కాలిక పద్ధతిపై పని చేసిన తొమ్మిది మంది సిబ్బందికి సోమవారం జీతాలు అందజేశారు. మామిడికుదురులోని సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ యాలి శ్రీనివాస్ ప్రభుత్వం నుంచి విడుదలైన రూ.2.10 లక్షలు విలువైన చెక్కులను తాత్కాలిక సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మట్టా సత్తిబాబు, కాకి శ్రీనివాస్, సీఈఓ అడబాల పెద్దిరాజు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్
CRISS FINANCIAL
(CIN: U65993TG1992PLC014687)
గెలాక్సీ, వింగ్‌బి, 16వ అంతస్తు, ప్లాట్ నెం.1, సర్వేనెం.83/1, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, TSIIC, రాయదుర్గం, పన్మక్త, హైదరాబాద్, తెలంగాణ-500081. టెలిఫోన్ నెం.: 040-45474750, వెబ్‌సైట్: www.crissfin.com

బహిరంగ నోటీసు

మా వినియోగదారుల సౌలభ్యం కోసం, కంపెనీ ఈ క్రింది శాఖను మూసివేయాలని/విలీనం చేయాలని నిర్ణయించిందని ప్రజలకు మరియు ప్రత్యేకించి వినియోగదారులకు తెలియజేయడానికి ఈ బహిరంగ నోటీసు జారీచేయబడినది.

1.	మూసివేయు / విలీనం చేయబడిన శాఖ పేరు & చిరునామా	శాఖ పేరు - కాకినాడ 1-26/1,1వ అంతస్తు, వలసపాకల జంక్షన్, డిటిడిసి కొరియర్ ఎదురుగా. వలసపాకల పంచాయతీ, కాకినాడ-533003
2.	ప్రత్యామ్నాయ శాఖ పేరు & చిరునామా (విలీనం తర్వాత కూడా శాఖ కొనసాగుతుంది)	శాఖ పేరు - రాజమండ్రి డి.నం.8-38/1, సుమిత్ర శ్రీనిలయం, 1వ అంతస్తు, నిర్మల గ్రాండ్ లక్కీ డ్రా దగ్గర, పెద్ద మసీదు దౌన్, ఖమ్మం చౌల్ట్రీ స్ట్రీట్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా(ఏపీ) పిన్-533101

విలీనం మరియు విలీనం తర్వాత లేదా శాఖను మూసివేసే కొత్త శాఖకు మార్చే ప్రక్రియలో వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి కంపెనీ తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని స్పష్టం చేయబడింది. సంబంధిత వినియోగదారులందరి రుణ ఖాతాలు గుర్తింపు కలిగిన శాఖకు (అంటే, సీరియల్ నంబర్ 2 లో పేర్కొన్న శాఖ) సజావుగా బదిలీ చేయబడతాయి. పైన పేర్కొన్న ప్రభావశీల మార్పు(ల)ను దయచేసి గమనించవలసిందిగా వినియోగదారులను ఇందుమూలంగా అభ్యర్థించడమైనది.

ఏదైనా మరింత స్పష్టత అవసరమైతే మరియు/లేదా ఏదైనా ఇబ్బంది ఎదురైతే, వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1800-102-5519/ ఇమెయిల్ ఐడి: css@crissfin.com వద్ద బ్రాంచ్ మేనేజర్ ను లేదా బ్రాంచ్ అధికారిని లేదా హెచ్‌ఓ ని సంప్రదించవచ్చును.

ప్రదేశము: కాకినాడ, తేది: 8.11.2025
అధికారి హోదా
క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్

క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్
CRISS FINANCIAL
(CIN: U65993TG1992PLC014687)
గెలాక్సీ, వింగ్‌బి, 16వ అంతస్తు, ప్లాట్ నెం.1, సర్వేనెం.83/1, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, TSIIC, రాయదుర్గం, పన్మక్త, హైదరాబాద్, తెలంగాణ-500081. టెలిఫోన్ నెం.: 040-45474750, వెబ్‌సైట్: www.crissfin.com

బహిరంగ నోటీసు

మా వినియోగదారుల సౌలభ్యం కోసం, కంపెనీ ఈ క్రింది శాఖను మూసివేయాలని/విలీనం చేయాలని నిర్ణయించిందని ప్రజలకు మరియు ప్రత్యేకించి వినియోగదారులకు తెలియజేయడానికి ఈ బహిరంగ నోటీసు జారీచేయబడినది.

1.	మూసివేయు / విలీనం చేయబడిన శాఖ పేరు & చిరునామా	శాఖపేరు- పాలకొల్లు_ఎల్‌పీపీ హెచ్.నం.27-2-13/1, న్యూ బ్యాంక్ కాలనీ, వినుకొండవారి తోట, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, పిన్-534260
2.	ప్రత్యామ్నాయ శాఖ పేరు & చిరునామా (విలీనం తర్వాత కూడా శాఖ కొనసాగుతుంది)	శాఖపేరు-అమలాపురం_LAP డి.నం.4-1-64, 1వ అంతస్తు, గవర్నమెంట్ లేడీస్ హాస్టల్‌రోడ్డు, సీతారామాలయం దగ్గర, వడ్డీగూడెం, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-533201

విలీనం మరియు విలీనం తర్వాత లేదా శాఖను మూసివేసే కొత్త శాఖకు మార్చే ప్రక్రియలో వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి కంపెనీ తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని స్పష్టం చేయబడింది. సంబంధిత వినియోగదారులందరి రుణ ఖాతాలు గుర్తింపు కలిగిన శాఖకు (అంటే, సీరియల్ నంబర్ 2 లో పేర్కొన్న శాఖ) సజావుగా బదిలీ చేయబడతాయి. పైన పేర్కొన్న ప్రభావశీల మార్పు(ల)ను దయచేసి గమనించవలసిందిగా వినియోగదారులను ఇందుమూలంగా అభ్యర్థించడమైనది.

ఏదైనా మరింత స్పష్టత అవసరమైతే మరియు/లేదా ఏదైనా ఇబ్బంది ఎదురైతే, వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1800-102-5519/ ఇమెయిల్ ఐడి: css@crissfin.com వద్ద బ్రాంచ్ మేనేజర్ ను లేదా బ్రాంచ్ అధికారిని లేదా హెచ్‌ఓ ని సంప్రదించవచ్చును.

ప్రదేశము:పాలకొల్లు_ఎల్‌పీపీ, తేది: 8.11.2025
అధికారి హోదా
క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్

మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం

ప్రజాదర్బార్లో మహిళకు రూ.లక్ష ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అమలాపురం : ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడి మంచానికే పరిమి తమైన ఓ వ్యక్తి కుటుంబానికి అం డగా నిలిచారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో కనకలక్ష్మి అనే ఓ మహిళ తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ మంత్రి సుభాష్‌కు అర్జీ ఇచ్చారు. ఆమె సమస్యను విన్న మంత్రి సుభాష్ చలించిపోయారు. కనకలక్ష్మీ భర్త చెట్టు మీద నుంచి పడి మంచానికే పరిమితమయ్యారు. వైద్యులు ఆపరేషన్ చేసినా నయం కాలేదు. దీంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బంది లతో సతమతమవుతుంది. సమస్య విన్న మంత్రి సుభాష్ తక్షణం తన వ్యక్తి గత నిధుల నుంచి రూ.లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందిం చారు. మంచి వైద్యం చేయించి ఆరోగ్యం బాగు చేయించాలని సూచించారు. మంత్రి సుభాష్ మంచితనాన్ని, సేవా గుణానికి పలువురు ప్రశంసించారు.

హుస్సేన్‌పురం వంతెన నిర్మాణానికి నిధులివ్వాలి

విశాలాంధ్ర - సామర్లకోట : మండలంలోని హుస్సేన్‌పురం గోదావరి కాలువపై నూతన వంతెన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు గ్రామస్తులు వినతిపత్రం సమర్పిం చారు. సోమవారం మండలంలోని అచ్చంపేట గ్రామం ఎమ్మెల్యే నివాసంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ గ్రామ ప్రజల వినతి పై సానుకూలంగా స్పందించారు. వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం లభించనున్నదని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ తమ సమస్యపై స్పందించి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే చినరాజప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

జీఓ138 ప్రకారంగా జీతాలు ఇప్పించండి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యం లో సోమవారం ఉదయం కాకినాడ జిజిహెచ్‌లో 12 గంటలకు మాతా శిశు విభాగం వద్ద 138 జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని యూనియన్ అధ్యక్షులు కెవి రామయ్య అధ్యక్షతన నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథి గా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ అండ్ ఎబాలిషన్ యాక్ట్ 1970 ప్రకారంగా, వైద్యఆరోగ్య శాఖ అధికారులతో, మంత్రివర్యులతో చేసుకున్న ఒప్పంద నియమ నిబంధన ప్రకారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏళ్ల తరబడి పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు 138 జీవో ప్రకారంగా 18600 మంజూరు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాల్లో ఎంత జమైనదో కంప్యూటర్ ఆపరేటర్ నియమించి సమాచారం తెలియజేయా లని, జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేసేం దుకు ఆసుపత్రి సూపరిండెంట్ జోక్యం చేసుకోవా లని, కాంట్రాక్టర్‌ని పిలిచి మాట్లాడి కనీస వేతనాలు అమలు చేయించాలని, కాంట్రాక్టర్‌కి ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని సూపరింటెంట్ తక్షణమే స్పందించాలని, సెక్యూరిటీ గార్డ్స్‌కు మాత్రం జీవో ప్రకారంగా జీతాలు అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి స్వామి బాబు సెక్యూరిటీ గార్డులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చీ అనిల్ కుమార్, ఎం రాజేందరరావు, నాయుడు అప్పరావు, దేగల మధు, పితాని రమణ, షేక్ మీరాబి, ఆవుల లోవ కుమారి, కాటూరి రాజు, లిల్లీ, లక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్‌కు జిల్లాలో రూ.72 కోట్ల నష్టం

విశాలాంధ్ర -ఉంగుటూరు: మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో 72 కోట్ల రూపాయల విలువైన పంట నష్టం వాటి ల్లిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం పంట నష్టాలను పరిశీలించింది. కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో 5703 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని, అధిక శాతం ధాన్యం పంట దెబ్బతిందన్నారు. 17. 60 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని, బొప్పాయి, అరటి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల కారణంగా జిల్లాలో తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు. 19 ఇళ్ళు దెబ్బతిన్నాయని, ఒక గేదె , 4 గొర్రెలు మరణించాయన్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే 3422 మంది ప్రజలను తుఫాను పునరావాస కేంద్రాలకు తరలించి, భోజన, వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లాలో తుఫాన్ కారణంగా జరిగిన వివిధ నష్టాలపై జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను, కుళ్ళిన వరిదుబ్బులు, దెబ్బతిన్న ఉద్యానవన పంట లను బృందం సభ్యులు పరిశీలించారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : ఎస్సై

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండల కేంద్రమైన ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో సైబర్ నేరాలు పట్ల విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండా లని ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బం దులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేర గాళ్ళు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

హెచ్‌సిఎల్‌లో ఉద్యోగావకాశం

రేపు జాబ్ మేళా - కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : "వికాస" ఆధ్వర్యంలో ఈనెల12వ బుధవారం ఉదయం 9.30గంటలకు హెచ్‌సియల్ (స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెటవర్క్ ఇంజనీర్, డెస్క్ టాప్ ఇంజనీర్, ఎల్ 1సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూస్ నిర్వహిం చబ డును. రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని "వికాస కార్యాలయం" (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటన లో తెలియ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగాలకు బీటెక్ (అల్ స్ట్రీమ్స్), బీసీఏ, బిఎస్సి (కంప్యూటర్స్), ఎంసిఏ 2019 నుంచి 2025 లో ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులుకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలి పారు .ఎంపికైన వారికి ఆరు నెలల ట్రైనింగ్ వ్యవధి లో ఏదాది ప్రాతిపదికన రూ 2.2 లక్షల నుండి 2.5 లక్షలు వరకు జీతం ట్రైనింగ్ అనంతరం 3.5 లక్షల నుండి 3.8వరకు వేతనం అందజేయబడతాయి. ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజ రు కావాలనీ వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.. లచ్చారావు కోరారు.

రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-తణుకు : "రాజ్యాంగ పీఠిక పఠనం - ప్రతిజ్ఞ" పేరుతో పశ్చిమ గోదావరి జిల్లాలో రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం ఒక ఉద్యమంగా సాగిం చాలని సోమవారం స్థానిక సురాజ్య భవనంలో జరిగిన రాజ్యాంగ ప్రచార వేదిక జిల్లా సదస్సు పిలుపు ఇచ్చింది. జిల్లా ప్రచార వేదిక కన్వీనర్ డి వి వి యస్ వర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అన్ని విద్యా సంస్థల, పౌరసమాజ సంస్థల, సకల శ్రామిక సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించాలని తలపెట్టిన ఈ కార్యక్రమానికి అన్ని సంస్థలు తమ సహకారం అందించా లని విజ్ఞప్తి చేశారు. జిల్లా వేదిక సభ్యులు, ఉద్దరాజు రామం ఫౌండేషన్ అధ్యక్షులు మంతెన సీతారాం మాట్లా డుతూ రాజ్యాంగ పరిరక్షణ తక్షణ అవసరంగా వున్న సమ యంలో రాజకీయాలకు అతీతంగా సాగిస్తున్న రాజ్యాంగ విలువల ప్రచార ఉద్యమంలో అన్ని సం స్థలు భాగస్వాములు కావాలని కోరారు. ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమా రావు, జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పివి ప్రతాప్ తమ సంఘాల సహకారం ప్రకటించారు. ఈ సదస్సులో డాక్టర్ రమేష్ చంద్ర బాబు, కొవ్వలి ఆంజ నేయ శర్మ, సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవసా పక అధ్యక్షులు పి. మురళి కుమార్, విశ్రాంత ప్రిన్సిపాల్స్ సంకు మనోరమ, అద్దాల సత్యనారాయణ లెక్చరర్ విష్ణు వర్ధన్ మాట్లాడారు. సీనియర్ న్యాయవాది డి కే వి ప్రకాష్, పి దక్షిణామూర్తి శ్రీశ్రీ విజ్ఞాన కేంద్రం నుంచి కడి యం సూరిబాబు, మహిళా సమాఖ్య నాయకురాలు సికిలే పుష్పకుమారి, సిఐటియు నాయకులు ఎ.అజయ కుమారి, పౌర హక్కుల సంఘం నాయకులు కౌరు వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు బొద్దాని నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, హేతువాద సంఘం జె.వెంకటేశ్వరరావు, జిల్లా విశ్రాంత జడ్జి లక్ష్మీ, పి పి శాస్త్రి తమ సంఘీభావ సందేశాలను ఇచ్చారు. అనంత రం రాజ్యాంగ ప్రచార వేదిక జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా డి వి వి యస్ వర్మ, సభ్యులుగా డాక్టర్ రమేష్, యస్ మనోరమ, పి, మురళీ కుమార్, పి. దక్షిణామూర్తి , సిహెచ్ జి వి సుధాకర్(తణుకు), మంతెన సీతారాం, జోసెఫ్, మల్లుల శ్రీనివాస్ (భీమవరం), పి.గోవిండ్, ఎం. షర్మిల (తాడేపల్లిగూడెం) వై.అజయ కుమార్, కెవిరాయపురాజు (పాలకొల్లు) ఎన్నికయ్యారు.

పామాయిల్ ఫ్యాక్టరీ పొగలో విషవాయువులు ఉన్నాయా..?

విశాలాంధ్ర - చింతలపూడి రూరల్: సీతానగరం , చింతంపల్లి పామాయిల్ ఫ్యాక్టరీల పొగల నుండి విషవాయువులు విరజిమ్ముతు న్నాయా అనేది చర్చనీయాంశమ వుతున్నది. ఆంధ్ర-తెలంగాణ సరి హద్దు ప్రాంతాల్లో ఉన్న చింతలపూడి మండలం సీతా నగరం, చింతంపల్లి రెవెన్యూల పరిధిలో పక్కపక్కనే పామాయిల్ ఫ్యాక్టరీలను నిర్మించిన విషయం తెలిసిందే. ఆ ఫ్యాక్టరీలు నిర్మించిన విధానమే నిబంధనలకు విరు ద్ధంగా ఉందని అంటున్నారు. చుట్టుపక్కల అతి దగ్గర లోనే నివాస ప్రాంతాలు ఉన్నప్పటికీ కంపెనీ నిర్మించి వారి పనులు వారు చేసుకుంటున్నారు. కంపెనీ పొగ నుండి పెద్ద ఎత్తున వస్తున్న మురుగుడు వాసనకు వర్షా కాలంలో చుట్టుపక్కల గ్రామాల వారు పడుతున్న ఇబ్బం దులు వర్ణనాతీతమని పలువురు అంటున్నారు. ఫ్యాక్టరీ నుండి విడుదలవుతున్న కలుషిత నీరు వలన పామా యిల్ తోటలు కూడా చనిపోయాయని , కొంతమంది ఒత్తిడి వలన మురికి నీరు బయటకు రాకుండా గోడలు కట్టి లోపల నీరు నిలువ ఉంచుతున్నప్పటికీ దగ్గర్లోని వ్యవ సాయ బోర్లలోకి కలుషిత నీరు దిగడం వలన పామా యిల్ పంట సర్వ నాశనం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషితనీరువల్ల చెరువులలో చేపలు కూడా చనిపోయా యని స్థానికులు అంటున్నారు. ప్రధా నంగా పొగ 12 గంటలకు ఒకసారి తూర్పు పడమర దిశలు మారుస్తారని, ఆ సమయం నుంచి 2:30 గంటలు సుమారు మూడు గంటల వరకు వచ్చే వాసన భరించే పరిస్థితి ఉండదని అంటున్నారు. శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలు, జ్వరాలు, నొప్పులు ఆ ప్రాంత ప్రజలకు సోకుతున్నాయని పలువురు అంటు న్నారు. ఏ రాజకీయ పార్టీ అధి కారంలో ఉంటే కంపెనీ యాజమాన్యం వారిని అంట కాగుతూ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా కాపాడు కుంటున్నాయని పలువురు అంటున్నారు. ద్విచక్ర వాహనాల నుంచి పొగ వస్తుంటేనే పొల్యూషన్ సర్టిఫికెట్లు పేరుతో ఫైన్లు వేసే అధికారులు ప్రభుత్వం సంవత్సరం పొడవునా ప్రతి క్షణం పెద్ద ఎత్తున దట్టమైన నల్లని పొగలు కక్కుతూ వాతా వరణ కాలుష్యాన్ని సృష్టిస్తుంటే కళ్ళుండి చూడలేని కబో దిలా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుం టున్నారు. జిల్లా రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రజలను వాతావరణ కాలుష్యం నుంచి కాపాడాలని కోరుకుంటున్నారు.

వ్యాధుల నివారణ పై అవగాహన

విశాలాంధ్ర - సీతా నగరం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమ వారం ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య త్వరలో వైద్య ఆరోగ్య శాఖ చేపట్టబోయే వివిధ వ్యాధుల నివారణ చర్యలు పై అధికారులు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ ఎమ్ భారతి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ నవంబర్ 12వ తేదీ నుంచి శ్వాస కోస వ్యాధుల నివారణ, నవంబర్ 17వ తేదీ నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ గురించి మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ రెండు కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా మండల అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ ఎస్ మూర్తి, ఏ ఓ సుబ్రమణ్యం, వెలుగు ఎం.డి.జిలాని, అంగన్వాడీ సూపర్వైజర్ కె. పెద్ద లక్ష్మి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా "కార్తీక వన సమారాధన"

విశాలాంధ్ర - కడియం : ఉసిరిచెట్ల పూజలు, చిన్నారుల ఆట పాటలు, పెద్దల ఆత్మీయ పలకరిం పులు, కష్టనష్టాలు, సుఖసంతోషాలు, అనుభూతులు వెరసి కేరింతల మధ్య కడియం మండలం కడియపులంక (బుర్రిలంక) శ్రీ ఈశ్వర ఫామ్స్ అండ్ నర్సరీలో కార్తీక వన సమా రాధన సాంప్రదాయ పద్ధతిలో జరిగింది. టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి రాజరాజేశ్వరి దంపతులు, కుటుంబ సభ్యులతో శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు. విష్ణు చక్రవర్తి స్వీయ నిధులతో ఏర్పాటు చేసిన ఈ వన సమారాధనకు తూర్పుగోదావరి జిల్లా వైసిపి అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మాజీ రుడా చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, డాక్టర్ గూడూరు శ్రీనివాసు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటి ఫికేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, వైసిపి మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ తదితరులు పాల్గొని ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. తాడాల చక్రవర్తి మాట్లాడుతూ గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఇదే నర్సిరీలో తన కుటుంబ సభ్యులతో కలిసి, కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: భారతదేశపు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త సొబగులద్దుతున్న బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్, అత్యంత నిర్దుష్టమైన ఈ స్వరం 2025లో మరొక మహత్తరమైన సంచికతో పునఃప్రవేశం చేస్తోంది. ఇక్కడ ఫ్యాషన్, సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమాగమం జరిగి, 'ద వన్ ఎండ్ ఓన్లీ 'వేదికను సృష్టిస్తుంది. ఫ్యాషన్ తదుపరి స్థాయికి ఇది రంగాన్ని సిద్ధం చేస్తుంది. ట్రెండ్స్ తరచూ మారుతూ పోయే ఈ ప్రపంచంలో, ఈ ఫ్యాషన్ టూర్ ఒక సాహసోపేతమైన మార్గాన్ని అనుసరిస్తూ, ఫ్యాషన్ను ముందుకు తీసుకు పోయేందుకు దిశానిర్దేశం చేయటాన్ని మళ్ళీ కల్పన చేసి, 'ఫ్యాషన్స్ నెక్స్ మూవ్' ను పునర్వ్యచిస్తుంది. ఇది కేవలం ఒక థీమ్ మాత్రమే కాదు. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వేదికల పై ఇది ప్రారంభం అవుతుంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో మరోసారి తన శక్తిని ఏకం చేస్తూ, ఫ్యాషన్ టూర్ భారతదేశపు అగ్రశ్రేణి డిజైనర్లు మరియు ప్రఖ్యాతి చెం దిన స్టైల్ ఐకన్లను, ఫ్యాషన్ ప్రపంచంలో సంచలనాన్ని మునుపెన్నడూ లేని విధంగా సంచలనం సృష్టించేట్లు కలిపి ముందుకు తీసుకువస్తుంది. షాహిద్ కపూర్, తమన్నా భాటియాలతో కలిసి డిజైనర్లు ఫాల్గుణీ, షేన్ పీకాక్లు పాల్గొని 'ద ఫ్యూచర్వేర్స్ ఆఫ్ ఫ్యాషన్'తో గుర్గావ్లో ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును అనా వృతం చేస్తూ ఈ టూర్ ఒక దిశను నిర్దేశిస్తుంది. ఒక రన్వే ఎలా ఉండాలో ఒక సమ్మోహనాత్మకమైన విధంగా, చూపులను ఆకట్టుకునే విధంగా, సాంకేతిక˝రిజ్ఞానం, ఖరీదైన ఫ్యాషన్ దుస్తుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించే విధంగా, ఫ్యాషన్ను అనుభవించే డైమెన్షన్లను మార్చే విధంగా పునర్నిర్వచిస్తుంది. ఇక్కడ డిజైనర్లు అభిషేక్ పట్నీ నమ్రతా జోషిపురా, మోటర్స్పోర్ట్స్ రంగంలోని వేగాన్ని, శక్తిని ఖచ్చితత్వాన్ని ఫ్యాషన్ రన్వే వద్దకు తీసుకువచ్చి, ఒక అంతర్జాతీయ స్టైల్ కొత్త భాషను నిర్వచిస్తారు. 2021 విశ్వసుందరి హర్నాజ్ సంధూ శైలిని, ర్యాపర్ రఫ్తార్ యొక్క అపారమైన శక్తిని ప్రదర్శించే ఈ చాప్టర్, పూర్తి స్థాయిలో %-% ఉత్తేజభరితమైన, సాహసోపేతమైన, అసామాన్యమైన గ్లామర్ ను కలిగి ఉండే ఫ్యాషన్ను తప్పక అందిస్తుంది. కోల్కతాలోని ఫినాలేలో'బ్రేకింగ్ ద మౌల్డ్స్ ఆఫ్ ఫ్యాషన్ క్రాఫ్ట్'లో కనిపిస్తుంది. ఇందులో చారిత్రాత్మక డిజైనర్ అనామికా ఖన్నా, ఆమెతో పాటు ఇషాన్ ఖట్టర్లు మళ్ళీ పాల్గొంటారని ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సేఠీ తెలిపారు.

గౌరీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన అయ్యన్న పాత్రుడు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నంలో గల అతి పురాతనమైన శ్రీ గౌరీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం సోమవారం పర్వదినం రోజున ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి కుటుంబ సభ్యులు సందర్శించుకున్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆలయానికి చేరుకోగానే ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకుడు దేవేంద్రి సుదీక్షి త శర్మ ఆధ్యాత్మికవేత్త రావిపాటి వరప్రసాద్ కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు కుమారుడు విజయ్ సువర్ణ దంపతులు రాజేష్ దివ్య దంపతులు ఆలయ ప్రదర్శన చేసి దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు దేవేంద్రి దీక్షిత శర్మ ఆలయ అంతరాలయంలో వేద

మంత్రాలతో పూజలు నిర్వహించి ఆశీర్వదించారు ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం తాను రాజమండ్రి పర్యటనకు వచ్చానని అనంతరం ఈ ప్రాంతంలో పురాతన ఆలయం ఏమైనా ఉందా అని ఆరా తీయగా దేవరపల్లి మండలం గౌరీపట్నంలో శ్రీ గౌరీ సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయం ఉందని తెలిసిందని తెలిపారు వెంటనే కొవ్వూరు ఆర్డీవోతో సంప్రదించి సోమవారం ఉదయం గౌరీ పట్నం శ్రీ గౌరీ సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం సోమవారం రోజున సందర్శించుకోవటం తన పూర్వజన్మ సుకృతము అన్నారు ఈరోజు తన భార్య పద్మావతి పుట్టినరోజు అని ఆయన తెలిపారు 2800 సంవత్సరాల క్రితం ఎంతో పురాతనమైన ఆలయాన్ని నిర్మించారని కాలక్రమేణా ఈ ఆలయం కావడంతో గౌరీపట్నం ప్రముఖులు దాతలు ఎంతో సుందరంగా ఆలయాన్ని నిర్మించి ఎదురుగా కోనేరు కూడా ఏర్పాటు చేయటం ఎంతో సుందరంగా ఉందని అన్నారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలియజేశారు ఆలయ ప్రాంగణంలో గల ఉప ఆలయాలను కూడా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు సందర్శించి దైవ దర్శనం చేసుకున్నారు

విరాళం అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి లో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి దేవరపల్లి గ్రామానికి చెందిన కాల్దారి శివయ్య సత్యవతి దంపతులు 25వేల రూపాయలు విరాళాల అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావుకు కాల్దారి శివయ్య సత్య వతి దంపతులు విరాళం అందజేశారు దాతలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుడ్ల వెంకటేశ్వరరావు గేలం వెంకటేశ్వరరావు అర్చకులు దుర్గాప్రసాద్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక పూజలు

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయం వద్ద తెల్లవారు జామున నుండి ఆలయ అర్చకులు సాయి కుమార్ శర్మ, మొక్కపాటి శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈడుపుగంటి శివరాం ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, కూచిపూడి సతీష్ దంపతులు, తాళ్లూరి శ్రీనివాస రావు, నల్లమాటి లక్ష్మి బాలకృష్ణ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు

"సాన్స్ ప్రోగ్రాం - 2025" గోడప్రతుల ఆవిష్కరణ

17 నుంచి 30 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "సాన్స్ ప్రోగ్రాం 2025 గోడ ప్రతులను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "న్యుమోనియా, కుష్ఠ వంటి వ్యాధులు పూర్తిగా నివారించగలిగినవే అన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్నారు. ప్రతి కుటుంబం జాగ్రత్తగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలి" అని సూచించారు. న్యుమోనియా లక్షణాలు గల పిల్లలకు తక్షణ చికిత్స అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు. తల్లిపాలు, పోషకాహారం, పరిశుభ్రత, సమయానికి టీకాలు (గ్రజ౦) వేయించుకోవడం వంటి చర్యలతో న్యుమోనియా నివారణ సాధ్యమని వివరించారు. %గ్రాంజ, జంజ% లలో అవసరమైన మందులు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, నెబిలైజర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నవంబర్ 17 నుండి 30 వరకు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమాలలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, డీఎంహెచ్వో డా. కె. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్వో ఎన్. వసుంధర, వైద్యఅధికారులు పాల్గొన్నారు.

జగన్ సాధారణ ఎమ్మెల్యే మాత్రమే

రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర- అనపర్తి: జగన్ ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమేనని, కనీసం ప్రతిపక్ష వాదా కూడా ప్రజలు ఇవ్వలేదని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం అనపర్తి నియోజకవర్గం లోని అనపర్తి మండలంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కుతుకులూరు లో రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అనపర్తిలోని అనపర్తి మండపేట బీటీ రోడ్డును ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కుతుకులూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ చాలామంది తనను ప్రశ్నిస్తున్నారని, జగన్ రాకపోతే తనకుసంబంధమేముందన్నారు. సభపతిగా అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు మాట్లాడే అవ కాశం ఇవ్వడం తన బాధ్యతని, ఆ బాధ్యత ప్రకా రమే జగన్మోహన్ రెడ్డికి కూడా మాట్లాడే అవకాశం ఇస్తామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామంటూ మాట్లాడుతున్నారని దేశంలో ఎక్కడా 11 సీట్లకు ప్రతిపక్ష హోదా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. తానే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదంటూ జగన్ నిందలు వేయడం తప్పు అన్నారు. సాధారణ ఎంఎల్ఏకి ఇచ్చి నట్లుగానే తనకు మాట్లాడే అవకాశం ఇస్తానని, ప్రెస్ మీట్ మాట్లాడేదేదో అసెంబ్లీకి వచ్చి మాట్లా డాలని ఆయన అన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయింది అని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిని అన్నారు. ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న శాసనస భాపతి అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనపర్తి మండలం పెడపర్తి శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులకు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, టిడిపి నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని స్వామివారిని

దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప పరిపాలన తెలియదని, రాష్ట్ర ఖజానాను దోచుకున్నారన్నారు. రాష్ట్రాన్ని అటువంటి దుర్మార్గుల నుంచి కాపాడాలన్నారు. ప్రజలు కూడా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కాపాడరన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పనిచేస్తుంటే వైసిపి నాయకులు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అనపర్తి తహసిల్దార్ డి అనిల్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి తో పాటు మండలాధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు ఆళ్ల గోవిందు, కర్రీ శేషారత్నం, సుభాషిని, తెలుగుదేశం పార్టీ అనపర్తి మండల అధ్యక్షులు దత్తుడు శ్రీను, పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, గ్రంథాలయం మాజీ చైర్మన్ నల్లమిల్లి వీ రెడ్డి, మల్లిడి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు